నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | మే 19, 2024 | www.navatelangana.com

సత్యమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నర్సింగ్ తండా గ్రామపంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మొగిలి సత్యమ్మ(63) అనారోగ్యంతో మరణించారు. మొగిలి సత్యమ్మ మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. సంతాపం తెలిపారు. అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్,వార్డు మెంబెర్ లక్ష్మయ్య, యాదయ్య, యువసేన నాయకులు జంగయ్య, చెన్నయ్య, యాదయ్య, రామకృష్ణ గ్రామస్తులు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

చెట్లను సంరక్షించుకుందాం: డాక్టర్ శివకాంత్

నవతెలంగాణ- మిడ్జిల్



నాటిన ప్రతి చెట్టును పెంచే విధంగా సిబ్బంది అందరూ నీరు పోసి సంరక్షించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్ అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో వైద్య వైద్య సిబ్బందితో కలిసి ఆస్పత్రి ఆవరణలో చెట్లకు నీళ్లు పోసి, పరిసరాలు పరిశుభ్రత చేశారు.ఈ కార్యక్రమంలో, ఫార్మసిస్టు శివకుమార్ ,స్టాఫ్ నర్స్ గ్రేస్, సూపర్వైజర్ మరియమ్మ,హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, సంపత్ ల్యాబ్ అసిస్టెంట్ , మహేందర్, వెంకటయ్య లింగమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకులతో వాగ్దేవి విజయకేతనం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎంసెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారని కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అఖిల అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రస్థాయి 2039 వ ర్యాంక్,అన్విత ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయి 2243వ ర్యాంకు అలానే నవ్య శ్రీ రాష్ట్రస్థాయి 2528 వ ర్యాంక్, వంశీకృష్ణ రాష్ట్రస్థాయి 2541 వ ర్యాంక్, వై స్వాతి రాష్ట్ర స్థాయి 3478 వ ర్యాంక్, కీర్తన రాష్ట్రస్థాయి 4893 వ ర్యాంక్ ,శశాంక్ రాష్ట్రస్థాయి 6,197 వ ర్యాంక్,కావ్య రాష్ట్రస్థాయి 6632 వ ర్యాంక్,సాయి దీపిక రాష్ట్రస్థాయి 8152 వ ర్యాంక్, సభ ఫాతిమా రాష్ట్రస్థాయి 8438వ ర్యాంక్ ,భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి 8760 వ ర్యాంక్, వైష్ణవి రాష్ట్రస్థాయి 9661 వ ర్యాంక్ సాధించినట్లు వారు వెల్లడించారు.వీరితోపాటు 15 వేల ర్యాంకులోపు 22 మంది విద్యార్థులు 20వేల ర్యాంకులోపు 29 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. సాధించాలనే సంకల్పం విద్యార్థులైతే సాధింప చేసే సమర్థత మాది అంటూ అధ్యాపకులు అందరూ కూడా ఎంతో కష్టపడి నాణ్యమైన విద్యను అందించి ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావనిరెడ్డి ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్‌రెడ్డి యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, కోట్ల శివకుమార్, నాగేందర్, మేఘ్యా నాయక్, నరేష్, సతీష్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వేదికలపై పథకాల పంట పండిస్తున్న శాన్వి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



పాలమూరు గడ్డపై పుట్టి అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్‌లలో పథకాలు సాధిస్తూ ముందుకు సాగు తుంది. జిల్లా కేంద్రం లోని సంతోష్ నగర్‌కు చెందిన అల్లంపల్లి సంతోష్ కుమార్, భారతి ముద్దుల పుత్రిక 10 సంవత్సరాల వయసు ఆరవ తరగతి చదువుతూ అంతర్జాతీయ వేదికలపై కరాటే ఛాంపియన్‌షిప్ సత్తా చాటడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణం. శుక్ర శని వారాలలో మలేషియాలో జరుగు తున్న 20వ అంతర్జాతీయ కరటే ఓపెన్ ఛాంపియన్షిప్ 2024 పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన తల్లిదండ్రులు తెలిపారు.ఇప్పటివరకు బెంగళూరు 2022 కరాటే ఛాంపియన్షిప్, సింగపూర్ 2023 ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని బంగారు పతకాలు సాధించినట్లు తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకుంటున్నారు. ఇప్పటివరకు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వివిధ వేదికలలో జరిగిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ లో పాల్గొని 18 బంగారు పతకాలు సాధించడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు. వివిధ దేశాల్లో జరిగిన అంతర్జాతీయ వేదికలపై పాల్గొని 9 బంగారు పతకాలు సాధించినట్లు వారు వెల్లడించారు. భవిష్యత్తులో దేశ సైన్యంలో పాల్గొని దేశానికి రక్షణగా నిలబడి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అందుకు తల్లిదండ్రులుగా మేము మా అమ్మాయిని ప్రోత్సహిస్తున్నట్లు వారు వెల్లడించారు.

ఇంటర్నేషనల్ కరాటేటోర్నీలో జిల్లా క్రీడాకారిణి ప్రతిభ

- రెండు పతకాలు సాధించిన సాన్విచంద్ర

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రం సుభాష్ నగర్ కు చెందిన అలంపల్లి సాన్విచంద్ర కరాటే మార్షల్ ఆర్ట్స్ లో విశేష ప్రతిభ కనబరుస్తోంది. పలు జాతీయ, అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొం టూ పతకాలు సాధిస్తుంది. ఇటీవలే మలేషియా దేశం ఇఫోసిటీలోని పెరాక్ అరెనా స్టేడియంలో జరిగిన 20వ అంతర్జాతీయ ఒకినావా గోజోరియో కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ లో సాన్వి చంద్ర పాల్గొని రెండు పతకాలు సాధించింది. కటాలో బంగారు పతకం, కుమితేలో కాంస్య పతకం సాధించింది. బంగ్లాదేశ్, సింగపూర్, మలేషియా దేశాల్లో జరిగిన కరాటే మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొంది. ఇప్పటివరకు సాన్వి చంద్ర అంతర్జాతీయస్థాయిలో9మెడల్స్, జాతీయస్థాయిలో 18 మెడల్స్ సాధించింది. శాన్విచంద్ర హైదరాబాద్ లో షోభుకే షిటో రియో కరాటేడూ కోచ్ కలిమెల శామ్యుల్ వద్ద మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటుంది.

ఎంసెట్ లో రిషి విజయదుందుభి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎంసెట్ 2024 ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిషి మెడికల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించినట్లు అకాడమీ గౌరవ సలహాదారు వెంకటయ్య డీన్ భూపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ఆవరణంలో అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంసెట్ అగ్రికల్చర్ ఫార్మసీ విభాగంలో కె .అనన్య 502, దానియ ఆయన ప్రశ్నించారు 520, శ్రీజ చిన్ని 1031, ఎం సాయి కీర్తన 1069, కే శ్రీజ 1100, టి గణేష్ 1118, పి.యశస్విని 1142, ఆర్ పి అమూల్య 1317,జి.వినూత్న 1373,ఎస్.పరిపూర్ణ 1457, కె. ఆర్నివా వశిష్ఠ 1507, ఎస్. శ్రావణ్ సందేశ్ 1519 , పూర్ణ దావే 1653, ఏ .తేజస్విని 1789, జి.సుమేధ చంద్ర 2115 ర్యాంకులు సాధించినట్లు వారు వెల్లడించారు.ఇంజనీరింగ్ విభాగంలో కే .సాకేత్ సింగ్ 1559, పి సిద్ధార్థ 3259, ఏ. దివ్య యశోద 5191, ఏ. సతీష్ 6998, జి. చందన 6142, జి. ప్రసన్నలక్ష్మి 7564, జి .మోహన్ 9443, మానస 9700, కే .సరస్వతి 12190, కే. శ్రీ వైష్ణవి 13439 పాటు మరో 215 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఇలాంటి పోటీ పరీక్షల్లో మా కళాశాల విద్యార్థులు ఎప్పుడు ముందుండే ఉంటారని తెలిపారు.

రుణమాఫీ తథ్యం

- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు
- ఉమ్మడి జిల్లాలో ఐదున్నర లక్షల మంది రైతులకు లబ్ది

నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి





ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా చిన్న, సన్న కారు రైతులే ఎక్కువగా ఉండడంతో రెండు లక్షల రూపాయలు వ్యవసాయ రుణం తీసుకున్న రైతులు చాలా తక్కువగానే ఉంటారు.లక్షలు రుణం తీసుకున్నావ్ రైతులే ఎక్కువగా ఉంటారు.ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ నిర్ణయం మూలంగా ఉమ్మడి జిల్లాలోని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికీ అరకొరగా, అసంపూర్తిగా చేయడం మూలంగా ఎవరికి ప్రయోజనం కలగలేదు. ఏకకాలంలో చేయకుండా విడతలవారీగా చేయడంతో చాలా తక్కువ మంది రైతులు మాత్రమే లబ్ది పొందారు. ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం, ఆ మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతాంగం పై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి రేవంత్ రెడ్డి ఈ స్థాయికి ఎదగడం మూలంగానే రైతాంగ సమస్యలు తెలిసే ,ఎంతకష్టమైనా రైతు రుణమాఫీకి కట్టుబడి ఉండడం నిజంగా అభినందనీయమని రైతులు అంటున్నారు.

2019 ఏప్రిల్ 10 నుంచి డిసెంబర్ 2023 వరకు 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాలు తీసుకున్న వారి వివరాలను సంబంధిత బ్యాంకు అధికారులు సేకరిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద రేవంత్ రెడ్డి సర్కార్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని రైతాంగం హర్షిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లాలోని అత్యధికంగా రైతాంగం వ్యవసాయ రుణాలు తీసుకున్నది. నాగర్ కర్నూలు జిల్లాలో 1,47,500 మంది రైతులు రూ. 935.40 కోట్ల రూపాయల వ్యవసాయ రుణం తీసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 1,23,102 మంది రైతులురూ 735.82 కోట్ల రుణం తీసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 95 ,199 మంది రైతులు, 3 67.72 కోట్ల రుణం తీసుకున్నారు. నారాయణపేట జిల్లాలో 94,359 మంది రైతులు రూ.357.62 కోట్ల రుణం తీసుకున్నారు. వనపర్తి జిల్లాలోని 88,948 మంది రైతులు రూ.340.20 కోట్ల రూపాయల రుణం తీసుకున్నారు. వీరందరికీ ప్రభుత్వం ఈ ఆగస్టు 15 వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేస్తున్నారు. అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నేతగా కాంగ్రెస్ పార్టీలో పేరు ఉంది. హేమా హేమీలున్న కాంగ్రెస్ పార్టీలో నెట్టుకు రావడం అంటే రేవంత్ రెడ్డి ది చాణిక్య నీతి అని చెప్పాలి. అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ప్రజల్లో జననేతగా పేరు తెచ్చుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారు. ఏకకాలంలో రైతాంగానికి రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని మాటిచ్చారు. అందులో భాగంగానే ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని డెడ్ లైన్ విధించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా అడుగులు వేస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైన రుణమాఫీ చేసి తీరుతామంటూ రేవంత్ రెడ్డి రైతాంగానికి మాటిచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఐదు లక్షల 49 వేల 108 మంది రైతులు వివిధ బ్యాంకుల్లో రూ 2.737 కోట్లు రైతాంగం వ్యవసాయ రుణాల కింద తీసుకున్నారు. వీరందరి రుణాలను మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

రుణమాఫీ విషయంలో ఆలస్యం చేయరాదు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఇప్పటికే ఇచ్చిన హామీ ఆలస్యమైంది. డిసెంబర్ 9 కల్లా రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటపై భరోసా లేకుండా పోయింది. ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరుతానన్న సీఎం హామీ నెరవేర్చాలి.

ఏ రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
మహబూబ్ నగర్

వాగ్దేవి జూనియర్ కళాశాలకు అంతర్జాతీయ గుర్తింపు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ డైజేషన్ (ISO) సంస్థ ద్వారా ISO 21001:2018 అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు ఉన్న జూనియర్ కళాశాలగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ జూనియర్ కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల కు గుర్తింపు వచ్చిన కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు.శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ తరపున యజమాన్యానికి సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా ఐఎస్ఓ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య సర్టిఫికెట్‌ను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డికి అందించారు ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందిస్తూ క్రమశిక్షణను విద్యా విలువలను మానవీయ విలువలను పెంపొందిస్తూ సామాజిక స్ఫూర్తిని కలుగజేస్తూ సాధారణ విద్యార్థులు సైతం విజయం సాధించి తమ భవిష్యత్తును బంగారమయంగా మార్చుకోవడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాట వేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న యాజమాన్యం మరియు అధ్యాపక బృందం గల కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల అని ఐఎస్ఓ గుర్తింపు పొందిన మొట్టమొదటి ప్రైవేట్ జూనియర్ కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల అని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో గుర్తింపు రావడం చాలా అభినందనీయమని కొనియాడారు.ఈ గుర్తింపును ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో పనిని కూడా విశ్రాంతిగా భావించి విద్యార్థుల ఉన్నతికై కష్టపడి జిల్లా ఖ్యాతిని ప్రపంచ నలుములలో చాటాలని సూచించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యావేత్త హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ విద్యార్థులు పట్టుదలతో చదివే విధంగా తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా నవ సమాజ నిర్మాణంలో అత్యంత కీలకపాత్ర పోషించే మహోన్నతమైన వ్యక్తులుగా ఎదగాలన్నారు. ఈ గుర్తింపును ఆదర్శంగా తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా ఖ్యాతిని దేశ నలుములలో చాటాలని అధ్యాపకులు వృత్తినే దైవంగా భావిస్తూ విద్యార్థులకు ఉన్నతమైన బోధన చేయాలని సూచించారు. అనంతరం కరెస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మా వాగ్దేవి జూనియర్ కళాశాలకు ఈ గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.దీనినే ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో విద్యార్థులు ఉన్నతికై విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై అహర్నిశలు శ్రమిస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల కలలను నిజం చేస్తామన్నారు. ఈ గుర్తింపు కళాశాలలో పనిచేసే అధ్యాపకుల మరియు అధ్యాపకేతర బృందం కృషి వలన రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్,ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి, సాదిక్ కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, నాగేందర్, రాఘవేంద్రరావు ,మెగ్య నాయక్ ,నరేష్ రఘువరన్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు





నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ జగ్జీవన్ నగర్ లో పి బాలకృష్ణ ఎ గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతిని పురస్కరించుకొని బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. స్పీకింగ్,కబడ్డీ, కుర్చీలాటలు, పరుగు పందెం, బాలికలు కుర్చీలాట, పరుగు పందెం, కబడ్డీ పోటీలను నిర్వహించారు.మొత్తం పది టీములలో 50 మంది బాలబాలికలు ఆటల పోటీల్లో క్రీడాకారులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఆర్ .రాంరెడ్డి , కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు,సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు కురుమూర్తి మాట్లాడుతూ బాలబాలికల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని నాణ్యతను పెంచే క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య దేశంలో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని క్రీడలను నిర్వహించామన్నారు.జగ్జీవన్ నగర్ లోని యువతీ యువకులు పెద్ద ఎత్తున ఆటల పోటీల్లో హాజరైయ్యారని తెలిపారు. ఇందులో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి డి చంద్రకాంత్,కాంగ్రెస్ నాయకుడు ఆంజనేయులు, సీఐటీయూ నాయకులు రాజ్‌కుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, నాయకులు ఈశ్వర్, ప్రశాంత, నందు క్రీడాకారులు సంతోష్, ప్రభాకర్, అమ్ములు మానవి, ఎల్లప్ప పాల్గొన్నారు.





మద్యం షాపు హత్య నిందితుల రిమాండ్

- మద్యం వ్యాపారులకు ఓపిక ఉండాలి
- సీఐ గాంధీ నాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి మద్యం షాపు దగ్గర జరిగిన ఘర్షణలో హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ తెలిపారు. శనివారం ఆ నిందితులను విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 25వ తేదీన బండమీదిపల్లి దగ్గర ఉన్న మద్యం షాపు దగ్గర మద్యం కొనుగోలు కోసం వచ్చిన శ్రీకాంత్ యాదవ్ మద్యం షాపు యజమానులకు మధ్య చిన్న ఘర్షణ మొదలై హత్య దారి తీసిందని వారు వెల్లడించారు. 25వ తేదీన అడ్డాకుల మండలం చెందిన శ్రీకాంత్ తండ్రి వెంకటేష్, 25 సంవత్సరాల వయసు గల అతను మద్యం కొనుగోలు చేసేందుకు బండమీదిపల్లి మద్యం షాప్ దగ్గరికి వచ్చినట్లు వారు వెల్లడించారు.యజమానికి వారి మధ్య చిన్న ఘర్షణగా దారితీసి మాతామాత పెరిగి అక్కడ ఉన్న షాపు యజమానులందరూ కలిసి అతనిపై ముక్కుముడిగా దాడి చేయడంతో హెూమోలోకి వెళ్లారని హైదరాబాద్ తరలించిన తర్వాత మరణించినట్లు వారు వెల్లడించారు. ఈ కేసులో పూర్తి విచారణ తర్వాత పదిమంది నిందితులుగా గుర్తించినందుకు సీఐ వెల్లడించారు. అందులో రవికుమార్ రెడ్డి, కోట్ల అరుణ్ కుమార్ రెడ్డి,దర్శనం రాకేష్,కోట్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి,శివశంకర్,కోట్ల కృష్ణారెడ్డి,విక్కీ వెంకటేష్, జపం పట్టి చిన్నమ్మ అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు వారు వెల్లడించారు.ఇంకా ఇద్దరు నిందితుల కోసం వెతుకుతున్నట్లు వారు వెల్లడించారు.ఈ కేసు విచారణలో పోలీసులపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని నిస్పాస్ పక్షంగా నిజాయితీగా పూర్తిస్థాయి విచారణ జరిపిన తర్వాత నిందితులపై శిక్ష పడే విధంగా మర్డర్ కేస్ సెక్షన్ తో పాటు అన్ని రకాల సెక్షన్లు పెట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా విచారణ చేసినట్లు వారు వెల్లడించారు.గత వారం రోజులుగా సోషల్ మీడియాలో కొందరు కావాలని పోలీసుల ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు పెడుతున్నారని ఇది ప్రజలు నమ్మొద్దని వారు కోరారు.భవిష్యత్తులో సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆరాధన మహోత్సవం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహెూత్సవం.శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం,భక్త బృందం ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతం,పుణ్య హవాచనాలుము, కలశ, గణపతి పూజ, గోవిందమాంబ సమేత విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్సి మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దామరగిద్ద విష్ణువర్ధన్ రెడ్డి,కమ్మరి వెంకటాచారి, రామాచారి,శశిచారి,జనార్ధన్, కేశవులు అహ్మదాబాద్ భజనమండలి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

ఆదివారం | మే 19, 2024 | www.navatelangana.com

విద్యుత్ సరఫరాకు.. హరితహారం అడ్డు

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు ప్రధాన రహదారులు గ్రామాలల్లో విద్యుత్ సరఫరాకు హరితహారం తీవ్ర ఆటంకంగా మారింది. .ప్రధానంగా రోడ్డు ప్రక్కనే చెట్లు నాటడంతో అవి పెద్దగా కావడంతో కరెంటు తీగలను తాకడంతో గాలి వీసినప్పుడు చెట్టు కొమ్మలు విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంత ˆరాయం ఏర్పడుతుందని విద్యుత్ సిబ్బంది తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం గాలులు వీచే సమయం కావడంతో అక్కడక్కడ చెట్లు కొమ్మలు విరిగి పడుతు న్నాయని అందువల్ల సిబ్బంది అక్కడికి వెళ్లి తొలగించేందుకు కొంత సమయం పడుతుందని కావున విద్యుత్ నిరంతర సరఫరాకు కొంత అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ సిబ్బంది తెలియజేస్తున్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల కేంద్రానికి చెందిన వడ్డె పావని బాలింత కొత్తకోట రాహుల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఆమెతో పాటు పుట్టిన బిడ్డ ఇద్దరు మృతి చెందారు.శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే పావని కుటుంబాన్ని పరామర్శించి మృత దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి ఓదార్పునిచ్చారు.పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,వడ్డె బాలస్వామి,యూత్ వైస్ ప్రెసిడెంట్ వడ్డె భాను,మాజీ ఎంపీపీ మహాదేవ్ గౌడ్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ వెంకట్ నారాయణ, నెల్విడి విజయ్, వడ్డె రాజు, గోవిందహళ్లి రాములు, రమేష్, వడ్డె కురుమన్న, తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

- మేడపల్లి గ్రామస్తులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మేడపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో చాలాకాలం నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆత్మకూరు పట్టణ కేంద్రం నుంచి మేడపల్లి గ్రామానికి ఆత్మకూర్ రైల్వే స్టేషన్ గేటు దగ్గర నుంచి గ్రామానికి రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కావున త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుచున్నారు."నీటి పారుదల శాఖలోకి పోవడం వల్ల రోడ్డు చేపట్టలేకపోయాం .."మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి అంజనేయులు." "రోడ్డు నిర్మాణ విషయంలో ఇదివరకు పూర్తి చేసేది ఉండేది కానీ ఐటి రోడ్డు రామన్ పాడ్ నీటి పారుదల శాఖలో నిర్మించవలసి ఉన్నందున నిధులు మంజూరు చేయకపోవడం వలన రోడ్డు నిర్మాణం చేపట్ట లేకపోయాం, ప్రస్తుతం రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేయించారు.త్వరలోనే రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి డి. చంద్రశేఖర్



నవతెలంగాణ - అమరచింత

రైతులకు నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయిస్తే ఎరువుల దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి డి. చంద్రశేఖర్ హెచ్చరించారు. శనివారం అమరచింత మండలంలోని నాగల్ కడుమూరు, అమరచింత మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ నిర్వహించారు. ఎరువుల దుకాణాలలో రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని సూచించారు. ఎరువుల దుకాణాలలో ఏపీ ఓఎస్ మిషన్ల ద్వారానే రైతులకు ఎరువులను విక్రయించాలని దుకాణదారులకు ఆదేశించారు. వాన కాలంలో ఇతర వ్యాపారస్తులు విత్తనాలు అమ్మడానికి వస్తే ఎరువుల వ్యవసాయ దుకాణదారులు ఆ వ్యాపారస్తులకు కొనుగోలు చేయరాదని ఆదేశించారు. అనంతరం అమరచింత, నాగలకడుమూరు లలోని ఎరువుల దుకాణాలలో రికార్డులను, మిషన్లను జిల్లా వ్యవసాయ అధికారి డి చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ లు పాల్గొన్నారు.

నేడు సుందరయ్య వర్ధంతి

నవ తెలంగాణ - వనపర్తి

దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పేదల పక్షాపాతి, ఆదర్శ ప్రాయుడు, విజ్ఞానఖని,పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకుడు ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యం లో ఆదివారం ప్రతి గ్రామం లో జరుపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ నివాసంలో శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

దుక్కి దున్నడం ప్రారంభించిన రైతులు

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పట్టణం గ్రామాలలో గత రెండు రోజుల క్రితం వచ్చిన వర్షానికి గ్రామాలలో రైతులు తమ పంట పొలాలలో చదును చేయడం ప్రారంభించారు. మరి కొద్ది రోజులలో రోహిణి కార్తి వస్తుందని ఈ కార్తిలో ప్రత్తి ,ఆముదం, మినుములు, కందులు ,పంటలు పెట్టినట్లయితే మంచి పంట వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు. అదేవిధంగా నీటిపారుదల సౌకర్యం గల భూములకు మిరప,బెండ, కూరగాయల పంటల కూడా అనుకూలంగా ఉంటుందని రైతులు తెలిపారు. రాబోయే రోహిణి కార్తీ లో విత్తనాలు విత్తినచో మంచి పంటలు వస్తాయని రైతులు నమ్మకం, అందుకు ఇప్పటినుండి తమ పంట పొలాలలో సొంత ట్రాక్టర్లు, కొందరు కిరాయికి తీసుకొని ,మరికొందరు తమ సొంత ఎడ్లతో దుక్కి దున్నడం ప్రారంభించారు..



గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

నవ తెలంగాణ - వనపర్తి

జూన్ 9న జరగబోయే గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రాంతీయ సమన్వయ కర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రూప్ 1 పరీక్షలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులు 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని సూచించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని, 10 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరని తెలిపారు.



అభ్యర్థులు పెన్ను, హాల్ టికెట్ తప్ప ఎలాంటి ఇతర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని, రెండు అంచల్లో తనిఖీలు, గేటు వద్ద, లోపల సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులతో సమన్వయ



సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు వనపర్తి జిల్లా నుడి పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు
- పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు




నవ తెలంగాణ - వనపర్తి

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పగటి బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎస్.యం. ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచెవిధంగా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని అవసరమైన చోట స్క్రైబ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి మాట్లాడుతూ మే, 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో వనపర్తి జిల్లా నుండి 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3978 ఉండగా ద్వితీయ సంవత్సరం 2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహసిల్దార్ కిషన్ నాయక్, డి.యం. ఆర్టీసీ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం


- రైతన్న దిగాలు
- ఐదు లక్షల ఆస్తి నష్టం
- రెండు ఫైర్ బస్సులు,జేసిబిలొచ్చిన ప్రయోజనం లేదు
- పశువులకు గడ్డి లేక రోదనలు...
- అధికారులు ఆదుకోవాలంటు వేడుకోలు



నవతెలంగాణ - మదనాపురం

ఎంతో ఇష్టంగా పెంచుతున్న మూగ జీవాల కోసం 75 ఎకరాల వరి గడ్డిని మూటలు కట్టి రైతు తన పొలంలో పెట్టుకున్నాడు. కొత్తకోట మండల కేంద్రానికి చెందిన శరత్ కుమార్ రెడ్డికి మదనాపురం మండలం గోవిందహళ్లి గ్రామ శివారులో భూమి ఉంది.అక్కడే జెర్సీ బర్రెలను పెంచుకుంటూ పాలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు.మూగ జీవాల మేతకు అక్కడక్కడ డెబ్బై ఐదు ఎకరాల నుండి వరి గడ్డిని రైతుల దగ్గర కొని మూటలుగా కట్టేసి ఆయన పొలంలో సమకూర్చుకున్నాడు.శనివారం ప్రమాదవశాత్తు గడ్డి అంటు కోవడంతో రైతు శరత్ కుమార్ రెడ్డి కన్నీరు మున్నీరయ్యారు. గడ్డిని ఆర్పేందుకు కొత్తకోట ఫైర్ స్టేషన్ నుండి ఎస్సై శంకర్ గౌడ్ అధ్వర్యంలో కొత్తకోట,ఆత్మకూర్ మండలాల నుండి రెండు ఫైర్ ఇంజన్లు వచ్చినా పలితం లేకుండా పోయింది.నీళ్లతో ఎంత ఆర్పినా లోపల మంటలు చెలరేగుతూ గడ్డి మొత్తం పనికి రాకుండా అంటుకుంది.మూటలుగా ఉన్న గడ్డిని జెసీబిల సహాయంతో పెకిలించి ఫైర్ ఇంజన్లతో ఆర్పేందుకు ఎంతో కృషి చేసిన కూడా పలితం లేకుండా పోయింది.ఐదు లక్షల రూపాయలు వెచ్చించి డెబ్బై ఐదు ఎకరాల వరి గడ్డిని కొనుక్కుంటే భూమి పాలు అయ్యిందని రైతు రోదనలతో మునిగిపోయాడు.ఎంతో కష్టపడి పశువులను మేపుకుంటు, పొలం పనులు చేసుకుంటున్న శరత్ కుమార్ రెడ్డికి తీవ్ర ఆస్తి నష్టం కలగడమే కాకుండా జెర్సీ బర్రెలకు తినడానికి ఏమి లేకుండా పోయిందని అక్కడికి వచ్చిన ప్రజలు తీవ్ర మనోవేదన చెందారు.అదికారులు వెంటనే స్పందించి రైతు శరత్ కుమార్ రెడ్డిని ఆదుకోవాలని కోరుతున్నారు.





దేవరపల్లిలో దొంగతనం

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో నెల్విడి వెంకటమ్మ భర్త దస్తగిరి ఇంట్లో దాదాపు 93 వేల వస్తువులు, నగదు ,దొంగతనానికి గురి అయినట్లు ఫిర్యాదుదారుల పేర్కొన్న విధంగా 16వ తేదీ తమ బంధువులైన కర్ర గ్రామానికి దినవారు నిమిత్తం వెళ్లి తిరిగి 17వ తేదీ మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో తాళం విరగొట్టి ఇంట్లోనే బంగారు నగదు ఎత్తుకెళ్లినట్లు వారు ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఫిర్యాదు వచ్చిన ఫిర్యాదును కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు





శనేశ్వర స్వామికి పూజలు

నవతెలంగాణ - బిజినేపల్లి

మండల పరిధిలోని నంది వడ్డేమాన్‌లో వైశాఖమాసం శనివారం దశమి నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ కోది నామ సంవత్సరంలో శనేశ్వర స్వామి మంత్రిగా వ్యవహరిస్తున్నడని, ఈ వైశాఖ మాసంలో శనేశ్వర స్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితమన్నారు. భక్తుల జన్మ రీత్యా, గోచార రీత్యా అర్థాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వుల నూనె, జిల్లేడు పూలు, జమ్మి ఆకులతో ఈరోజు పూజించారన్నారు. బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్, సాయిసృజన్ సిబ్బంది గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజల పెద్దన్న ధ్యాప నిఖిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఎందరో అభాగ్యులకు.. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి పేద ప్రజల తరపున కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి పెద్దన్నగా పెద్దన్నగా నిలబడుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలో మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, శుక్లా రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు, డీఎస్‌ఆర్ యువసేన సభ్యులు ఉపాధి కూలీలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు, పండ్లు, శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు నిఖిల్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలే గణేష్, వాల్మీకి రవి, మ్యాకల శివకుమార్, దయాకర్, ఆదినారాయణ, వడ్డే శ్రీను, ప్రవీణ్ రెడ్డి, పోలె భాస్కర్, దార గోపాల్, రాజు, శ్రీశైలం, చిరు, రమేష్, రామస్వామి, పరశురామ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వాసవి మాత జయంతి



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత జయంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వాసవి మాతకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వాసవి మాత జయంతిని ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. అందరిపై వాసవి మాత చల్లని చూపు ఉండాలని ఆయన కోరారు. అనంతరం దేవాలయంలో గీతా పారాయణం, హనుమాన్ చాలీసా, పల్లకి సేవ, సామూహిక కుంకుమ అర్చన తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాదబరితంగా నల్ల గుంత



నవతెలంగాణ - వంగూరు

వంగూరు మండలంలోని కోనాపూర్ గ్రామంలో నల్లాల కోసం గుంతలు తీసి రెండు నెలలు గడుస్తున్నా కూడా గుంతల తీసి అలాగే వదిలేయడం ఎంత వరకు సమంజసం అని ఆ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అసలే పాఠశాలలకు సెలవులు కావడంతో చిన్నపిల్లలు ఆడుకుంటూ ఆ గుంతలో పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం. నల్ల గుంతలు మూసి వేసే ప్రక్రియ కార్యక్రమాన్ని చేపట్టాలని వాటర్ మెన్ మరియు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లినా కూడా నిర్లక్ష్య ధోరణితో వెళుతున్నారన్నారు. చిన్నపిల్లల గుంతలో పడి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ఆ కాలనీవాసులు చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ నల్ల గుంతలను మూసివేసే వేయాలని కోరారు.

ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా వీణ రావు



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన వీణ మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు వినేపల్లి గణేష్ రావు, రమేష్ రావు, రాఘవేంద్రరవులకు సోదరి. ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా నియమితురాలు అయిందని మండల బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ రావు సోదరులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో సన్మానించినట్లు వారు తెలిపారు. వెలమ సంఘంలో జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన తొలి మహిళ అని, అదేవిధంగా ముష్టిపల్లి గ్రామానికి చెందిన మహిళ ఏకగ్రీవంగా వెలుమ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నిక కావడం గ్రామానికి, మండలానికి గర్వకారణమని ఇంతటి పేరు ప్రతిష్టలు తెచ్చిన వీణారావును ఆ గ్రామగణేష్ రావు యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు, కార్యకర్తలుఆమెను అభినందించారు.

ఎస్‌ఐని సస్పెండ్ చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - కందనూలు

వెంకటయ్య ఆత్మహత్యకు కారణమైన నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్‌గా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన వెంకటయ్య జీవనం కొనసాగిస్తుంటే వృద్ధురాలు బంగారం దొంగతనం చేశావంటూ నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో పాటు ఆయన భార్యకు ఫోన్ చేసి నీ భర్త నాగర్‌కర్నూల్‌లో వృద్ధురాలికి యాక్సిడెంట్ చేశాడని తప్పుడు మాటలు వారి భార్యకు చెప్పి పోలీస్ స్టేషన్‌లో ఉన్నాడు తీసుకెళ్లమని ఫోన్ చేయడం దుర్మార్గమన్నారు. మళ్లీ మళ్లీ ఇంటరాగేషన్‌కు పిలుస్తాం. నువ్వు కచ్చితంగా రావాలంటూ బెదిరించడంతో మళ్లీ పోలీస్ స్టేషన్‌కు వెళ్తే కచ్చితంగా కొడతారని భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఇది వెంకటయ్య ఆత్మహత్య కాదని ఎస్సై గోవర్ధన్ చేసిన హత్యగా భావించాలన్నారు. ఎస్సై గోవర్ధన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సత్యం, నవీన్, నరసింహ, వెంకటయ్య, పాల్గొన్నారు.

అంతర్గత కమిటీలపై కమిషనర్ల నిర్లక్ష్యం

- పురపాలక శాఖ ఆదేశాలు బేఖాతర్

నవతెలంగాణ - అచ్చంపేట

ప్రభుత్వ సంస్థల కార్యాలయాలలో మహిళ ఉద్యోగులు అసాంఘిక లైంగిక వేధింపులకు కట్టడి చేయాలనే ప్రధాన లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పురపాలిక శాఖలలో మహిళల వేధింపుల కట్టడికి అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ రాష్ట్ర అధికారులు ఏప్రిల్ 29న ఆదేశాలు జారీ చేశారు. మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించడానికి పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. ప్రిసైడింగ్ అధికారిగా మహిళ ఉద్యోగిని నియమించాలి. సామాజిక సేవ కార్యక్రమాలను భాగ్యసామ్యం అవుతుందా వ్యక్తులను వ్యక్తులను సభ్యులుగా తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ మహిళ ఉద్యోగి లేకపోతే ఇతర శాఖల నుండి తప్పనిసరి పరిస్థితుల్లో మహిళల ఉద్యోగిని తీసుకోవలని నివేదికలో పొందుపరిచారు. నాగర్‌కర్నూలు జిల్లాలో అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ మున్సిపల్ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో రెండు లక్షల 47 వేల పైగా ఓటర్లు ఉన్నాయి. ప్రభుత్వ రంగ స్థలంలో పురుషులతో పాటు మహిళలు



పోటాపోటిగా పనులు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో కొందరు పురుష అహంకారంతో జీర్ణించుకోలేక వ్యక్తిగత లైంగిక వేదింపులకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి సంఘటనను పునరావతం కాకుండా నూతనంగా ఏర్పాటు చేయనున్న అంతర్గత కమిటీలు మహిళా వేధింపులకు పూర్తిగా కట్టడి చేయాలని పురపాల శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. జిల్లాలో 4 మున్సిపాలిటీలు ఉంటే ఎక్కడ కూడా మహిళా వేధింపుల అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయలేదని తెలిసింది. బాధ్యతగా అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయడంలో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉత్తర్వులు వచ్చాయి.. కమిటీ వేయలేదు..



మహిళా వేధింపుల కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ఆదేశాలు వచ్చాయి. అని అచ్చంపేట మున్సిపాలిటీలో కమిటీ వేయలేదు పూర్తిస్థాయిలో చర్చించి త్వరలోనే కమిటీ ఏర్పాటు చేస్తాము.

- శ్యాంసుందర్, మున్సిపల్ కమిషనర్, అచ్చంపేట

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ కె.సీతారామరావు

నవతెలంగాణ - కొల్లాపూర్/పెంట్లవెల్లి

వర్షాలను దృష్టిలో ఉంచుకొని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరిం చాలని నాగర్‌కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు సూచించారు. శనివారం కొల్లాపూర్, మాచినేనిపల్లి, పెంట్ల వెల్లిలో పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడ్లను పూర్తిగా ఎండబెట్టిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు సూచించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు ఇవ్వాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు అధికారులను సంప్రదించి గన్నీబ్యాగులను సమకూర్చుకోవాలన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను అంచనావేస్తూ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. 17శాతం తేమ ఉన్న వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్లు హిమబిందు, పెంట్ల వెల్లి సర్పంచ్ స్వర్ణ రామన్‌గౌడ్ కబీర్, అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

తెలకపల్లి : వరి కొనుగోలు వేగవంతం చేసి రైతులు తెచ్చిన అన్ని వడ్లను





కొనుగోలు చేయాలని డీసీఓ స్వామికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. వడ్ల తేమశాతం 14 ఉండేలా చూసుకొని కొనుగోలు చేయాలన్నారు. మాయిచ్చర్ మీటరు చూడగా తేమ శాతం 18, 19 వస్తున్నాయి. మరొక రైతువి తేమశాతం చూడగా 45శాతం వస్తున్నాయని వర్షం వచ్చే సూచన ఉండడంతో రైతులు జాగ్రత్తగా వరి ధాన్యం తడవకుండా కవర్ల ద్వారా కప్పి జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేయవలసిందిగా సంబంధిత ఇన్‌ఛార్జిలకు సూచించారు. ఏపీఎం నిరంజన్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండల పరిధిలోని ఐకేపీ కేంద్రాలలో పెద్దూరు, గట్టునెల్లికుదురు, నడిగడ్డ, తెలకపల్లి తదితర గ్రామాల్లోని నాలుగు కేంద్రాల్లో మొత్తం 4,010 బస్తాల ద్వారా 1,604 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే రైతులు పూర్తిగా తేమశాతం 14 ఉంటే తీసుకొని రావాలని డీసీఓ తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, ఏపీఎంలు బి.నిరంజన్, ప్రభాకర్, సీసీ నరసింహ, వీవోఏ ఫర్హాద్ బేగం, రైతులు తిరుపతయ్య, కేశవులు పాల్గొన్నారు,

ఉప్పునుంతల : మండలంలో నూతన గోదాం దగ్గర ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్ తనిఖీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా సివిల్ సప్లై అధికారి రైతులకు వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌కు తీసుకొని వచ్చే ముందు వరి ధాన్యం ఆరబెట్టుకొని సరైన తేమ శాతం,





నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్‌కు తీసుకొని వచ్చిన వెంటనే రైతల యొక్క పట్టా పాస్ బుక్, బ్యాంకు అకౌంట్ ఆధార్, వరి కొనుగోలు టోకెన్‌ను సెంటర్ ఇంచార్జ్‌కి ఇచ్చి సహకరించాలని రైతులకు పలు సూచించారు. జిల్లా అధికారి వెంబడి ఉప్పునుంతల తహసిల్దార్ శ్రీకాంత్, పీఎస్‌సీఎస్ సంఘ సీఈఓ రవీందర్ రావు, సెంటర్ కొనుగోలు ఇంచార్జ్ శోభ, సంఘ సిబ్బంది శంకర్, రాములు, కాశన్న రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వాహన సౌకర్యం కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి

నవతెలంగాణ - వంగూరు

ఉపాధి కూలీలకు పని ప్రదేశానికి వెళ్లడానికి వాహన సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి అన్నారు. శనివారం మండలంలోని కోనేటిపురంలో పని చేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు సోమల తాండ దిగువన ఉన్న గుట్టల ప్రాంతంలో ఉపాధి కూలీలు పనికోసమై 6 కిలో మీటర్లు కూలీలు నడుచుకుంటూ వెళ్లి పనులు చేసుకుని తిరిగి గుట్టల సందులంగా వస్తున్నారు. దీంతో కూలీలంతా చాలా ఇబ్బందులకు గురవుతున్న ఎంపీడీవో, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వాహన సౌకర్యంగా ఏర్పాటు చేయకుండా కూలీలతో నిర్బంధంగా పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గుట్టలలో పనిచేస్తున్న సందర్భంగా మంచినీళ్ల గాని, మెడికల్ కిట్టు గాని, కనీస వసతులు కల్పించకుండా కూలీలు పనిచేస్తున్నారు. ఎర్రటి ఎండలో పనులు ముగించుకొని నడుచుకుంటూ వస్తుండగా ప్రమాదాలకు గురైన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600, 200 పని దినాలు కల్పించాలన్నారు. పనిముట్లను టెంట్ గాని, పనిముట్లు గాని నేటికు కూడా సప్లై చేయకుం





డా పనిచేస్తున్నారు. జిల్లా అధికారులు మాత్రం టెంట్లు, మంచినీళ్లు, మెడికల్ కిట్లు, వాహన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని చెప్తున్నా క్షేత్రస్థాయిలో అలాంటి వేవీ కల్పించకుండా అధికారులు కూలీలకు ఎలాంటి భద్రత కల్పించకుం డా పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూలీలకు మౌలిక వసతులు వాహన సౌకర్యం కల్పించి కూలీలకు కనీసం 15 రోజులకు ఒకసారి అయినా బిల్లులు చెల్లించాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. లేనియెడల ఈనెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బుచ్చయ్య, రాము, రేణమ్మ, శ్రీను, భాగ్యమ్మ, శంకర్, కూలీలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల పరిధిలోని వెలటూర్‌లో ఉపాధి కూలీలు పనిచేసే పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల రోజు వేతనం రూ.300 నిర్ణయిస్తే అమలులో మాత్రం సరాసరి రూ.180లకు మించి రావటం లేదన్నారు. కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ.600 ఇవ్వాలని సంఘం తరపున డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రహ్లాద్, సాలయ్య, రవి, నారయ్య, శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే క్రిమినల్ కేసులు తప్పవు : ఎస్సై



కందనూలు : నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రోడ్లపై నడిపితే చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ ఎస్సై రామేశ్వర్ రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సూరెన్స్‌తో పాటు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్లపై చలామణి అవుతున్న వాహనాల పాత్రలను తనిఖీ చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అరగంట సమయంలోనే ఎలాంటి నెంబర్ ప్లేట్లు లేకుండానే రోడ్ల పై తిరుగుతున్న సుమారు 40 వాహనాలను తమ ఆధీనంలోకి తీసుకున్నామ న్నారు. నంబర్ ప్లేట్లు, పెండింగ్ చలాన్లు కూడా పూర్తిగా చెల్లించేలా అవకాశం కల్పించామన్నారు. ఎలాంటి పత్రాలు కూడా లేని వాహనాలను మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. వారితోపాటు ఏఎస్ఐలు చంద్రయ్య, నిరంజన్ రెడ్డి, మోయిన్ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ఎన్నికల గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి తమ్ముడు అనిల్ కుమార్(45) ఆదివారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఇంటికి వెళ్లి మృతుని పార్థిక దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, పెద్దకొత్తపల్లి సింగల్ విండో చైర్మన్ బి.శ్రీనివాస్, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవుల్ తిర్మలాపూర్ సర్పంచ్ వి.సత్యం, గంట్రావ్‌పల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల ఎంపీటీసీ డి.రవికుమార్, కొత్త యాపట్ల ఉప సర్పంచ్ మల్లయ్య, నక్కలపల్లి ఉప సర్పంచ్ మేకల మల్లేష్, వెన్నచర్ల ఉప సర్పంచ్ భీరం భాస్కర్ రెడ్డి, బొల్లె ఈశ్వరయ్య, వి.బాలింగ చారి, భయ్యా రాముడు, జంగం పెద్ద నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియ తక్షణమే చేపట్టాలి

- టీఎస్ యూటీఎస్ డిమాండ్

నవతెలంగాణ - కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ తక్షణమే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ కల్వకుర్తి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాండయ్య, నెహ్రూ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్ ఆవరణలో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టేందుకు నిర్ణయించడం హర్షణీయమన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం బదిలీల ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రకటించాలని వారు గుర్తు చేశారు. 8 ఏళ్లుగా ఉపాధ్యాయుల పదోన్నతులు లేకపోవడంతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారి సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈ పోరాటాల ఫలితమే ఈరోజు ఈ ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, చావ రవి ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ నాయకుల బృందం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించడంతో ఆయన స్పందించి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ చేపట్టేందుకు నిర్ణయించారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బాలరాజు, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఎల్లయ్య తదితరులున్నారు.

కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకోండి

- ఫిర్యాదు చేసిన కూతురు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లిలో మా అమ్మ హంసమ్మను కిడ్నాప్ చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కూతురు శిరీష శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెద్ద రేవల్లి గ్రామానికి వెళ్లి తిరిగి మారేపల్లికి వచ్చిన మా అమ్మను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి బొల్లెరా వాహనంలో తీసుకుపోయారని, ఈ విషయాన్ని తెలిసి తాను మా అమ్మకు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుపక్కల వారితో మాట్లాడాక కిడ్నాప్ చేసిన వారిపై శిరీష ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శిరీష తల్లిని కిడ్నాప్ చేశారని కొందరు అనుమానితులపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అవమానం తట్టుకోలేక ఆత్మహత్య

- మాజీ ఎమ్మెల్యే ఆరోపణ

నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి గ్రామానికి చెందిన దళిత వర్గానికి చెందిన ఆటో వెంకటయ్య(45)పై బంగారం చోరి చేశాడనే నెపం వేయబడింది. విచారణ నిమిత్తం వెంకటయ్యను నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, పోలీసులు భయభ్రాంతులకు గురి చేసి, చితక బాధడంతోనే మనస్థాపానికి గురై వెంకటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా ఆరోపించారు. చేయని నేరానికి పోలీసులతో దెబ్బలు తిని, చిత్రహింసలకు తట్టుకోలేక ఉరివేసుకుని చనిపోవడం బాధాకరమని, ఆత్మహత్యకు కారకులైన పోలీసులపై తెలంగాణ డీజీపీ, నాగర్‌కర్నూల్ ఎస్పీలు వెంటనే విచారణ జరిపి పోలీసులపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల -నారాయణపేట
ఆదివారం | మే 19, 2024 | www.navatelangana.com



కోర్టు సిబ్బందికి వాటర్ డిస్పెన్సర్ల బహుకరణ

నవతెలంగాణ - నారాయణపేట రూరల్

నారాయణపేట జిల్లా కోర్టు సిబ్బందికి ఇద్దరు న్యాయవాదులు వాటర్ స్పెన్సర్‌లను శనివారం బహూకరించారు. హైకోర్టు న్యాయవాది నాగార్జున రెడ్డి స్మారకార్థం న్యాయవాది కరుణాకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది రఘువీర్ యాదవ్ తల్లి గొల్ల యశోదమ్మ స్మారకార్థం వాటర్ డిస్పెన్సర్లను బహూకరించారు. సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాస్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కోర్టు సిబ్బందికి మంచి నీటిని అందించేందుకు సహకరించిన న్యాయవాదులు కరు ణాకర్ రెడ్డి, రఘువీర్ యాదవ్‌లను సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాస్ అబినందించారు.

కళాశాల అభివృద్ధికి మీ వంతు సహకారం ఇవ్వండి



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో గట్టు ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ అయిన టువంటి పి.శశిధర్ రెడ్డి కళాశాల సమస్యలను అసెంబ్లీ స్పీకర్ అయి నటువంటి గడ్డం ప్రసాద్ కుమార్ ని వివరించారు. వివరాల్లోకి వెళితే ఆసియా ఖండంలోనే వెనుకబడిన మండలం గట్టు మండలం విద్యాభి వృద్ధిలో ముందుంటుంది అలాంటి మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్య అభివృద్ధికై కృషి చేయుటకు దయ హృదయంతో కళాశాల ప్రిన్సి పాల్ తనవంతుగా తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ని కలిసి కళాశాల అభివృద్ధికి మీ సహకారం తప్పకుండా కావాలని, కళాశాలలో సైన్స్ సబ్జెక్టుల కు అనుమతి కావాలని, అధ్యాపకుల కొరత ఉందని, పరికరాల సదుపాయాల కొరత ఉందిని కళాశాల అభివృద్ధికి ఆటంకాలు ఎన్ని ఉన్న, కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ టాపర్స్‌గా ఫలితాలుగా కూడా సాధించారని పేర్కొనగా వెంటనే సభాపతి కమిషనర్‌కి ఫోన్ చేసి గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేస్తానన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ తక్షణమే ఆదేశాలు జారీ చేస్తా మని చలిచారు. మీ సహకారం ఉంటే తప్పకుండా కళాశాల సమస్యలులేకుండా చేయగలుగుతారని కళాశాల అభివృద్ధికి మీ వంతు సహకారం తప్పకుండా ఉండాలని గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి, తెలం గాణ అసెంబ్లీ స్పీకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం భారత ప్రభుత్వ అదనపు డైరెక్టర్ డా.సంతోష్ కుమార్ పాండే దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట తహసిల్దార్ మంజుల ఉన్నారు.

నీటి లీకేజికి మరమ్మత్తులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో వివిధ వీదులకు సరఫరా అయ్యే ప్రధాన పైపులైను లీకేజీ కావడంతో పట్టణంలోని వివిధ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయం పురపాలక సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లగా శనివారం సాయంత్రం రామన్ పాడు నుంచి ఆత్మకూర్ కు వచ్చే దారిలో పెద్ద కెనాల్ దగ్గర పైపు లీకేజ్ అయినది. ఇట్టి లీకేజిని జెసిబి తో శనివారం సాయంత్రం మరమ్మతులు కొనసాగుతున్నాయి. పూర్తిచేసి నీటిని సరఫరా చేస్తామని మిషన్ భగీరథ సిబ్బంది తెలిపారు.

ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని వాసవి కాలనీ గల శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు వాసవి మాత జన్మదినం సందర్భం గా వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొ ని పూజా కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు బాలకృష్ణ, రామకృష్ణ, కిరణ్ కుమార్, పావని, సుమా, అర్చన, పాల్గొన్నారు.

ఫుట్ బాల్‌కి ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన శ్రీలత అనే అమ్మాయి జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా, ఆ అమ్మాయిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఇట్టి పోటీలలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చు, ఫీజు మొత్తాన్ని బీకేఆర్ ఫౌండేషన్ తరపున, బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నేత బాలకృష్ణ రెడ్డి తరపున వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా అందించారు. సహాయం అందించిన బీకేఆర్ ఫౌండేషన్ వారిని గ్రామస్తులు, తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ వెనుక బడిన ప్రాంతమైన మన ప్రాంతం నుంచి ఇలాంటి మట్టిలో మాణిక్యాలకి తన వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.

గ్రూప్-1 పరీక్షకు ఏర్పాటు పూర్తి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జూన్ 9న నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్-1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు 2గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో 10గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. జిల్లాలలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్‌లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 5231 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అసౌకర్యం జరగకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు.

బడి బయటి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



చదువు మానేసి బడి బయట ఉన్న పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులు ఆదేశించారు. శనివారం ఐడిఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్, విద్యాశాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు బడిలో చేరిన విద్యార్థులు కొంతమంది వ్యవసాయ పనులకు వెళ్తుండడంతో హాజరు శాతం తగ్గుతోందన్నారు. ఆ ప్రభావం పదో తరగతి పరీక్ష ఫలితాలపై పడుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోవడమే కాక, వారు చదువులో వెనకబడే అవకాశం ఉందన్నారు. జూన్ 1 నుంచి అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున మూడేళ్లు నిండిన చిన్నారులందరూ అంగన్వాడీ కేంద్రాల్లో చేరేలా వారి తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల్లో పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు, పోషకాహారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐసీడీఎస్, ఐసీపీఎస్, పోషణ అభియాన్, (డీ హెచ్ఈడబ్ల్యూ) డిస్ట్రిక్ట్ హబ్ ఎమ్పవర్మెంట్ ఆఫ్ ఉమెన్, (ఎన్‌హెచ్‌టీఎస్) న్యూట్రిషన్, హెల్త్ ట్రాకింగ్ సిస్టం, (ఎస్ఎస్ఎఫ్‌పీ) సుపెర్వైస్డ్ సప్లమెంటరి ఫీడింగ్ ప్రోగ్రాం, సఖి కేంద్రం పనితీరు, విధులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాల అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, జిల్లాలో బాలల హక్కులు కాపాడేందుకు, మహిళా సాధికారతకు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్, దివ్యాంగుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీడబ్ల్యూవో సుధారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహ, ఐసీడీసీఎస్ సీడీపీఓలు హేమలత, కమలాదేవి, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట రూరల్



నారాయణపేట జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్విరామంగా కృషి చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులకు, స్పెషల్ పార్టీ, ఎస్బి, టాస్క్ఫోర్స్ పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డు లు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రతి ఒక్క పోలీసు అధికారి సిబంది అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించాలన్నారు. కష్టపడి అంకిత భావంతో విధులు నిర్వర్తించే వారికి డిపార్ట్మెంట్‌లో కచ్చితంగా గుర్తింపు లభిస్తుందన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా విధులు నిర్వహించి నందున జిల్లా పోలీసులను హోంగార్డ్ ఆఫీసర్ నుండి పై స్థాయి అధికారి వరకు అందరిని ఎస్పీ అభినందించారు. ఇదే ఉత్సాహంతో జిల్లా పోలీసులు బాగా పనిచేసి నారాయణపేట జిల్లాకు, తెలంగాణ రాష్ట్రా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఎస్‌బీసీఐ రామ్‌లాల్, ఆర్ఐ నరసింహ, ఎస్ఐలు సునీత, శివ శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి'





నవతెలంగాణ - గట్టు

మండలంలో మాచర్లలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూని యన్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాల వేసిన టి.సునందు, పి.కాసిని, బొగ్గులు చెన్నయ్య, గ్రామ పెద్ద మనుషులు పాలాభిషేకం నిర్వహించారు. తిరుపతి జిల్లాల్లో మే 13, 2024 రోజున వెంకటగిరి పట్టణంలో క్రాస్ రోడ్డు సమీపాన ఎస్ఎస్ డిగ్రీ కాలేజ్ దగ్గర నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం తల మండెంను వేరుచేసి తలను మొండెం పక్కన ఉంచారు. విగ్రహంను ధ్వంశం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తీవ్రవంగా ఖండిస్తూ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ధ్వంస్వం చేసిన రోజున ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఓటింగ్ కార్యక్రమం ఉన్నది. అందులో దళితులు ఓటు వేయడం అనగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి మూల కారకుడు అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఏ గనుక ఈ అంబేద్కర్‌ని యొక్క బొమ్మ పైన కక్షపూరితంగా అంబేద్కర్ తలమండెం వేరుచేసి అంబేద్కర్‌ను హత్య చేసినంత సంతోషంతో ఊగిపోయిన గుండెలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే కఠినమైన చర్య తీసుకుని చట్టపరంగా శిక్ష పడే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం ఇంతటితో ఆగకుండా పెద్ద ఎత్తున ఉద్రిక రూపం దాల్చడానికి ప్రజా సంఘాలు ముందుకు రావాలని కూడా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ తరపున పిలుపునిచ్చారు. ఇది జిల్లాలోనే రాష్ట్రంలోనే మండలాల్లోనే అన్ని ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహమును ధ్వంసం చేసిన వారిని వెతికి తక్షణమే కఠిన మైన శిక్షకు వేసే వరకు ప్రతి ఒక్కరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారందరూ ఉద్యమ పోరాట కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రతి భారతీయ పౌరుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రతి వ్యక్తి కేసులు పెట్టాలని వారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన నాయకులు, జై భీమ్ నాయకులు, గ్రామస్తులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టంలోని ఎస్ఎస్ డిగ్రీ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం దారుణం వారిని చట్టపరంగా అరెస్టు చేసి శిక్షించాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కె.శంకర్, సామాజిక కార్యకర్త కే.నారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఊట్కూర్ వారు మాట్లాడుతూ భారతదేశంలో అందరికి సమానంగా రాజ్యాంగం హక్కులు కల్పించిన మహనీయునికి ఇలాంటి పరిస్థితులు రావడం చాలా బాధాకరమన్నారు. దళిత పీడిత ప్రజల కోసం నిరంతరం పోరటం చేసిన మహోన్నతమైన వ్యక్తి బాబా సాహెబ్ అంబే ద్కర్ అలాంటి వారికి అవమానం చేసిన నిందితులను చట్ట పరంగా కఠినంగా శిక్షించి మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బి.తిమ్మప్ప, వెంకటప్ప, భరత్, కె.నాగరాజు ఎంఆర్‌పీఎస్ నాయకులు హరి ఓం, యాల్లప్ప, హన్మంతు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

నవతెలంగాణ - నారాయణపేట రూరల్



నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టులో జరిగిన కో-ఆర్డినేషన్ సమావేశంలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునీ పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సూచించారు. రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కంపోండబుల్, సైబర్ క్రైమ్స్, హిట్ అండ్ రన్ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని లోక్ అదాలత్‌లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట టౌన్, రూరల్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారాయణపేట, కోస్గి, మరికల్, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్‌లలో ఈ పెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని టార్గెట్‌గా ఇచ్చారు. ఎక్సైజ్ శాఖలో ఏమైనా పెండింగ్ కేసులు ఉంటే క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6,500 కేసులను టార్గెట్‌గా న్యాయమూర్తి నిర్దేశించారు. ఈ సందర్భంగా డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90శాతం వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ జి.శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, జిల్లాకు చెందిన సిఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణం మొత్తం సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అనంతరం ఆలయ పూజారి గురాచారి అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. ఆ తర్వాత లలిత సహస్ర నామావళి, విష్ణు సహస్రనామావళి, సామూహిక కుంకుమార్చన, లక్ష పుష్పార్చన అనంతరం అమ్మవారి పల్లకి సేవ, రథోత్సం, ఒడిబియ్యం, డోలారో హణం, అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరి సహాయ, సహకారాలతో ప్రతి సంవత్సరం అమ్మ వారి జయంతిని అద్భుతంగా జరుపుకుంటామని, ఈ జయంతి సందర్భంగా పట్టణ, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, మనసాని వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోరిశెట్టి భాస్కర్, కల్వ శ్రీనివాస్, అనుగొండ శ్రీనివాస్, సత్యనారాయణ, ఆళ్ల గడ్డ శ్రీనివాస్, వట్టం రతన్, వాసవి రాము, కిరణ్, సుజిత్, విజయ్ నారాయణ పేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, పద్మ కొత్త విజయలక్ష్మి, సుధ, శారద, ప్రసన్న, త్రివేణి, సృజన, సుష్మిత, నిరోషా తదితరులు పాల్గొన్నారు.



పలు చోట్ల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని 8వ వార్డు జంగాల గుట్టకు చెందిన గగనం రాములు అనారోగ్యంతో మరణించిన విషయం వార్డు కౌన్సిలర్ విభూది నారాయణ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి తెలిపారు. వనపర్తి నియోజక వర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం, బొంబాయి మన్యం కలిసి మరణించిన కుటుంబాన్ని పరా మర్శించి వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

శ్రీరంగపురం మండలం తాటిపాముల గ్రామానికి చెందిన పోయ పెద్ద కురుమన్న ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి చేయూత క్రింద ఆర్థిక సహాయాన్ని ఐదువేల రూపాయలను కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, మండల నాయకులు అంకె వెంకటయ్య నాయుడులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

వనపర్తి సొంత బజార్‌లో మరణించిన వడ్డే కురుమూర్తి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వనపర్తి హైదరాబాద్ ఇంద్ర కాలానికి చెందిన గంధం డేవిడ్ అనారోగ్యం కారణ చేత మరణించిన విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

